బాలమిత్ర, డిసెంబర్ - 1996, జి. రామలక్ష్మి - హైదరాబాదు

# ప్రాయశ్చిత్తం

బాబాకి దీపాలు వెలిగించడమంటే చాలా యిష్టం. ప్రమిదలో వత్తులు వేసి, నూనెవేసి చీకటిని పారదోలుతూ వెలుగునిచ్చే ఆ దీపాల వెలుగు అంటే బాబాకి చాలా ప్రాణం.

అందుకే ప్రతినిత్యం బాబా పగటివేళ బిక్షకేకాక, దుకాణాలకు కూడా వోయి నూనె, వత్తులు అడిగి తెచ్చుకుంటూ వుండేవారు.

బాబాకి అంతమంది భక్తులు, పేరు, గౌరవం ఉండటం చూసి ఓర్వలేని ఆ ఊరి మునసబు దుకాణదారులందర్నీ సమావేశపరచి, "మీరంతా ముస్లింలు కదా? మీకు మసీధు అంటే నిష్ట, ఇష్టంకదా! అలాంటి మీ మసీదులో మీకు వ్యతిరేకంగా ఓ సాధువు అటు ముస్లిమో ఇటు హిందువో తెలియని ఓ కపటసన్యాసి చేరి, మీ మసీదు సూత్రాలకు, నియమాలకు వ్యతిరేకంగా, హిందూ సంప్రదాయాన్ని చేర్చి పైగా మీ నుంచే నూనె, వత్తులు తీసుకెళ్ళి దీపాలు వెలిగిస్తున్నాడు. ఇది మీరంతా చూసి ఎలా ఓర్చగలుగుతున్నారు? మీకు సిగ్గుగా, అవమానంగా లేదా?" అంటూ రెచ్చగొట్టాడు.

దాంతో వారి మనసు మారిపోయి "అవును మీరన్నది నిజమే. ఇన్నాళ్ళూ మాకీ ఆలోచన తట్టనేలేదు. ఇకమీదట ఆ బాబాకి నూనె, వత్తులు ఇవ్వం" అన్నారు.

ఆ తర్వాత బామా దుకాణాలకి రాగా, అందరూ "నూనె లేదు, వత్తులు లేవు. ఇక మీదట మేమివ్వ" అని చెప్పారు.

అయినా కూడా బామా, "అల్లామాలిక్, అల్లా మీకు మేలుచేయుగాక" అంటూ దీవించి వెళ్ళిపోయారు కోసం తెచ్చుకోక నవ్వుతూ ఆ తర్వాత మసీదుకు వచ్చి ఒక గుడ్డపేలిక తీసుకుని దానిని సన్నటి తునకలుగా చించి, వత్తులుగా చేసి ప్రమిదలో వేసారు బాబా! జూక చెంబునిండా నీళ్ళు తీసుకుని మంత్రించి తన శిష్యులకిచ్చి, ప్రమిదల్లో పోయమన్నారు. ఆ తర్వాత వాళ్ళు ఆ నీళ్ళని ప్రమిదల్లో పోయగా, బాబా దీపాలు వెలిగించారు. ఆ రోజు మసీదులో రోజూ కన్నా మరింత కాంతివంతంగా దీపాలు వెలిగాయి.

అది తెలిసి మునసబుతో సహా అందరూ అక్కడికి పరుగు పరుగున వచ్చారు. బాబా మహిమకు, శక్తికీ అశ్చర్యపోయి బాబా కాళ్ళపై పడి, "బాబా! ఏమి విచిత్రం! గుడ్డపేలికలతో వత్తులు చేసి, నూనెకి బదులు

నీరుపోసి దీపాలు వెలిగించారా! మీ మహిమ అమోఘం. మీ శక్తి ఊహాతీతం. నిజంగా మీరు భగవంతుని స్వరూపులు. మేము సత్యం తెలుసుకోలేక మిమ్మల్ని బాధపెట్టాం. ఉండి కూడా లేదని చెప్పిన మా అందరికీ తగిన శాస్తి జరిగింది. మా నూనె డబ్బాలన్నీ ఖాళీ అయ్యాయి" అంటూ బావురుమన్నారు ప్రాయశ్చిత్తంతో.

బాబా వారిని లేవదీసి, ఓదార్చి నవ్వుతూ "ప్రాయిశ్చిత్తాన్ని మించింది మరేదీలేదు. మీరేం బాధపడకండి నాదేముందు అందరినీ కాచేవాడు ఆ అల్లా ఒక్కడే. నేను మీమీ పాపాలను సేకరించి దీపాలను వెలిగించడం, మీ చీకట్లను తరిమి వెలుగును చూపించడంకోసమే! దానధర్మాల రూపంలో మానవులు తమతమ పాపాలను, ఖర్మలను, వ్యాధులను, బాధలను తమకు తెలియకుండానే ధారపోస్తారు బిక్ష రూపంలో, దానం రూపంలో. అందుకే బిక్ష అడిగేది, పుచ్చుకునేది ఓ బిచ్చగాడే అనుకోక పరమాత్ముని తల్చుకుంటూ 'కృష్ణార్పణం' అంటూ దానం చెయ్యాలి. అలా చేయటం వల్ల జీవులు కొంత వరకు పాపాలకు, ఖర్మలకు దూరమయి మనశ్శాంతినీ, ఆనందాన్నీ, తృప్తినీ పొందగలుగుతారు. నేను అనునిత్యం అడిగే బిక్ష. సేకరించే బిక్ష మీమీ ఖర్మలు, పాపాలే సుమా! అందుకే అనునిత్యం అని మీ దగ్గర నుంచి సేకరించి ప్రక్షాళన చేసుకుంటాను" అంటూ వివరించి చెప్పారు.

బాబా చెప్పిన మాటల్లోని ఆంతర్యం తెలుసుకుని బాబాకి జేజేలు పలికారు అంతా ఏక కంఠంగా.

అందుకే బాబా చేసే ప్రతి పనిలోను జూక విశిష్టత ఉంటుందని గ్రహించాలి.